జమీన్ రైతు

స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు

సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి

Regd. No. H. NL. 18
సంపుటి: 58 సంచిక: 14
స్థాపితం: 1930
3-4-1987
శుక్రవారం
12 పేజీలు రూపాయి

వారసత్వ బాంబు: దెబ్బతిన్న బాబు!

యావత్ సంఘంలో ముసలం పుట్టింది అనేది పాతకథ. ముఖ్యమంత్రి ఎన్. టి. రామారావు కుటుంబంలో రాజకీయ విభేదాలు తప్పవు రామారావు కుటుంబాన్ని రెండుగా చీల్చివేశాయా అని పరిశీలకుల అభిప్రాయం.

మా హైదరాబాదు విలేఖరి

అనూహ్యంగా ప్రారంభమైన విభేదాలను అంతమాట అనలేముగాని. మొత్తానికి అల్లుళ్ల ఆధిపత్యపోరు ప్రారంభమైన

మొన్న మొన్నటివరకు తెలుగుదేశం పార్టీలోగాని, ప్రభుత్వంలోగాని 'నంబర్-టు' చంద్రబాబునాయుడుగారే ననేది జగద్విదితం. విరంచుల ప్రవృత్తి కలిగిన రామారావుకు వుండిన ఒకేఒక అంకుశం చంద్రబాబునాయుడు. రామారావు మాటంటే పార్టీలో, ప్రభుత్వంలో ఏ విధంగా వేదవాక్కో, రామారావుకు బాబు మాటంటే అంత అనుల్లంఘనీయమైనది. రామారావు తీసుకున్న నిర్ణయాన్ని, బహిరంగంగా ప్రకటించ గలిగిన నిర్ణయాన్ని కూడా మార్పించ గలిగిన ఏకైక వ్యక్తి చంద్రబాబు నాయుడు. అది పార్టీ సమన్వయంగాని ప్రభుత్వవిధాన విషయంగాని 'బాబు వరగంటి' అనేంత బలమైన తిరుగులేని పలుకుబడిని రామారావుమీద చంద్రబాబు నాయుడు కలిగివుండినాడు. పెద్దల్లుడా, చిన్నల్లుడా అనేది తేల్చుకోవలసివచ్చినపుడు రామారావు చిన్న ల్లుడైన చంద్రబాబు పక్షమే వహించేవాడు తెలుగుదేశం పార్టీమీద, ప్రభుత్వంమీద, యమునికి శివునికికూడా వెరువకనే పేరున్న నాయకుడు రామారావుమీద చంద్రబాబు

—కొరవ 7వ పేజీలో



ఉపమండలాలకు ఉపనాయకులే వ్యతిరేకం!

"మార్పు" ముఖ్యమంత్రి ఎన్టీ రామారావుకు ప్రియమైన పదం: సినిమాలలో వేషాలు మార్చినంత సులువుగా సుస్థిర

మా హైదరాబాదు విలేఖరి

మైన పాలనా వ్యవస్థలనూ మార్చివేసే యత్నం ఆయనకు గొప్పసరదా. మంత్రులనుంచి మంత్రివర్గందాకా ఆయన ఇప్పటికెన్నో మార్పులుచేశారు. అయినా తనివితీరలేదేమో, పంచాయితీలమీద పడ్డారు.

పంచాయితీల వ్యవస్థ ప్రారంభం నుంచి, గ్రామస్థాయి స్వతంత్రపాలనకు, స్వయం నిర్ణయాధికారానికి అనుగుణంగా మార్పులు చెందుతూ, వస్తుండిన పంచాయితీలను, సమూలంగా మార్చివేసే ప్రయత్నంలో వున్నారాయన.

మండలాలకుతోడుగా ఉపమండలాలు సృష్టించటం స్థూలంగా ప్రభుత్వం సంకల్పిస్తున్న మార్పు. అయితే వీటిని ఉప మండలాలు అనడానికి వారు ఇష్టపడటం లేదు. "క్లస్టర్ ఆఫ్ విలేజస్" (గ్రామాల సముదాయం) లేదా 'వయబుల్ పంచాయత్'' (ఆర్థిక పుష్టి కలిగిన పంచాయితి) అని పిలుస్తున్నారు. 4, 5 వేల జనాభా ప్రాతిపదికగా పంచాయతీలను విలీనం చేయడం దీని కార్యక్రమం. ఈ ప్రతిపాదన అమలైతే పంచాయితీల సంఖ్య దాదాపు 3 వ వంతు- 19 వేల నుంచి 12 వేలకు- తగ్గుతుంది.

అంటే ఒకమంచి పెద్దగ్రామం ... ఆ గ్రామం పరిపాలనను అగ్రామంలోనే

—కొరవ 7వ పేజీలో

పినాకిని తీరం

స్వర్గీయ ఆదిశేషయ్య

[illegible]

1952 లో [illegible]

[illegible]

తిక్కవరపు సుబ్బరామిరెడ్డి [illegible] స్వామి రంగనాథానంద. చిత్రంలో [illegible] సుబ్బరామిరెడ్డి; [illegible] స్వామి [illegible], [illegible] కలెక్టర్ బి. కె. [illegible]

[illegible]

సుబ్బరామిరెడ్డి!

నెల్లూరు ఏమిచేసింది?

శ్రీ తిక్కవరపు సుబ్బరామిరెడ్డి [illegible] సుబ్బరామిరెడ్డి [illegible]

—రెండవ 10వ పేజీలో

కనపడుటలేదు

శీనయ్యా!

నీవు ఇంటినుండి పోయింది తెలిసి మీ అమ్మ - నాన్న రాత్రి, పగలు విలపిస్తున్నారు. వారి ఆవేదన హృదయ విదారకంగా వుంది. నీవు ఎక్కడవుంటేది వెంటనే నాకు తెలియజెయ్యి: చాలు

ని అన్న, శీనన్న

జమీన్ రైతు

నిజోద్దేశ్యం ఇదే!

మొదట్లో రద్దుల ప్రభుత్వంగా ప్రసిద్ధికెక్కింది తెలుగుదేశం ప్రభుత్వం. ఇప్పుడు మార్పుల ప్రభుత్వంగా పేరుపొందుతున్నది. ఏ ప్రభుత్వమైనా రద్దులు చేయకూడదని, మార్పులు గావించకూడదని ఎవ్వరూ అనరు. ఏదిచేసినా ఆలోచించి చేయాలి, అవసరమైతే చేయాలి; ప్రజోపకరమైతే చేయాలి; అంతేగాని మంచిచెడు విచక్షణ లేకుండా, అవసరానవసరాలతో నిమిత్తంలేకుండా ఒకవ్యక్తి గొప్పతనం కోసం, ఒకవ్యక్తి చిత్తచాపల్యంకోసం కాలం పరీక్షకునిలిచి, సువ్యవస్థితమైన, సుప్రతిష్ఠితమైన వ్యవస్థలను సమూలంగా మార్చడం మాత్రం సమర్థనీయము, సహనీయముకాదు.

పంచాయతీరాజ్ వ్యవస్థనే తీసుకోండి. అది ఒక రాష్ట్ర ప్రభుత్వమో, లేక ఒకరిద్దరు వ్యక్తులో రూపొందించిందికాదు; దేశ స్థాయిలో పరిపాలనానుభవంగల ప్రజానాయకులతోకూడిన కమిటీ నియమింపబడి, ఆ కమిటీ దేశవ్యాప్తంగా పర్యటించి, అందరి అభిప్రాయాలు సేకరించి, ఆచరణయోగ్యమైనదిగా, అందరికీ ఆమోదయోగ్యమైనదిగా, గ్రామీణాభివృద్ధికి దోహదకరమయినదిగా సిఫారసు చేయబడి, అన్నిరాష్ట్రాలలో అమలుజరుపబడిన వ్యవస్థ పంచాయతీరాజ్! ప్రవేశపెట్టబడడమేకాదు పాతికేళ్ళనుండి విజయవంతంగా కొనసాగుతున్న వ్యవస్థ అది.

ప్రజలు అలవాటుపడిపోయిన అటువంటి వ్యవస్థను అస్తవ్యస్తం గావించింది తెలుగుదేశం ప్రభుత్వం. పేరులో మార్పుతప్ప రూపమంతా పాతదే. అంతేకాదు, 'ప్రజా' పరిషత్తులు, మండలులు అని పేరుపెట్టి పూర్వంవున్న అధికారాలు వూడబెరకబడ్డాయి. జిల్లా ప్రజలందరిచేత ఎన్నుకోబడే జిల్లా ప్రజాపరిషత్తు ఛైర్మన్ పదవి అలంకారప్రాయమే; కించిత్‌కూడా అధికారమున్నదికాదు! సమితులను చీల్చి, గ్రామాలను గందరగోళంగాచేర్చి మండలాలు ఏర్పాటు చేయడంతప్ప వాటికి ప్రత్యేకాధికారాలులేవు. వాటికి ఎన్నికలుకూడా జరిగిపోయాయి; ఇప్పుడు ప్రభుత్వదృష్టి పంచాయితీలమీద పడింది.

దశాబ్దాలుగాదు, శతాబ్దాలుగా వుంటున్న గ్రామ పంచాయతీలకుకూడా ఎసరుపెడుతున్నది తెలుగుదేశం ప్రభుత్వం. ఇక ఏగ్రామానికాగ్రామాన్ని ప్రత్యేక పంచాయితీగా వుంచరట; అసలు పంచాయితీ అనేపేరే వుండదు; కొన్నిగ్రామాలనుచేర్చి ఉపమండలాల పేరుతో ఏర్పాటుచేస్తారట. దీనివల్ల ఉపమండలాధిపతి గ్రామం మాత్రం అభివృద్ధిచెంది, తక్కిన గ్రామాలు నిరాదరింపబడే అవకాశం వుంటుంది. ఇటువంటిపరిస్థితి గ్రామాలమధ్య విద్వేషాన్ని రేకెత్తించి గ్రామాలను అశాంతిమయం గావిస్తాయి. ఇది ప్రమాదకరమయిన ప్రతిపాదన; గ్రామ స్వతంత్రాన్ని హరించే ప్రతిపాదన.

సహకార సంస్థలకు సంబంధించి 'సింగిల్ విండో' పద్ధతి చూడడానికి ఆదర్శంగానే వుంటుంది; ఆక్షేపణకు వీలులేకుండానే వుంటుంది; కాని దీనివల్ల ఆచరణలో అవినీతి కేంద్రీకృతం కావడమే కాకుండా, సభ్య సొసైటీ గ్రామాలమధ్య పరస్పర అపోహలు అవిశ్వాసం ద్వేషం, వైరం తలెత్తి అవి విఫలమైనా ఆశ్చర్యంలేదు, 'సింగిల్ విండో' లో కలపబడుతున్న సొసైటీలు ఒకదానికొకటి అనుకొనివున్నవికాదు; అందుబాటులో వున్నవికాదు; ఏవిధమయిన సంబంధము, సాన్నిహిత్యము వున్నవికాదు; మండల ప్రజాపరిషత్తులలో గ్రామాలను కలిపినట్లు ఈ సొసైటీలనుగూడా తమకు అనుకూలంగావుండేటట్లు కలిపింది. ప్రభుత్వం రేపు ఉపమండలాలలో కలిపే గ్రామాల విషయంలోకూడా ప్రభుత్వ విధానం, వైఖరి ఈవిధంగానే వుండబోతుంది.

సహకార రంగంలో 'సింగిల్ విండో' పద్ధతికాని; పంచాయతీ రంగంలో ఉపమండలాల ఏర్పాటుకాని ప్రజలకోసం, ప్రజాశ్రేయస్సుకోసం చేస్తున్న మార్పులుకాదు; గ్రామస్థాయి నుండి పైవరకు అన్ని సంస్థలను తన చేతపట్టుకొని తనపార్టీ పరిపాలనను శాశ్వతీకరించుకోవడమే ముఖ్యమంత్రి వుద్దేశ్యం. సహకార సంఘాల్లో పార్టీసభ్యులను విరివిగా చేర్పించమని ముఖ్యమంత్రి తెలుగుదేశంవారిని పురమాయించడంలోనే ప్రభుత్వ దురుద్దేశ్యం వెల్లడవుతుంది. స్వలాభంకోసం, పార్టీ ప్రయోజనంకోసం ముఖ్యమంత్రి రామారావు పరిపాలనావ్యవస్థను ఎటా అస్తవ్యస్తం గావిస్తున్నాడో,ఛిన్నాభిన్నం చేస్తున్నాడో ప్రజలు గమనించడం అవసరం.

జమీన్ రైతు

3-4-1937

విశంతు వివాహంపై దాడి

గత నెల 21 తేది వెంకటగిరిలో బ్రాహ్మణ వైశ్య విశంతు వివాహం జరిగినరోజు సాయంకాలం 5 గంటలకు హరికథా కాలక్షేపము జరుగుతుండగా ఎన్నికలలో ఎస్టేటువారు ఆధారపడియుండినవారు కొందరు దౌర్జన్యముగా కొమట్లు పెళ్ళిపోయి ఎస్టేటువారు బయట కట్టివుండు పందిరి అరటి స్తంభములను ఈడదోయవలసినదిగా ఆర్డినెన్సు గావించారని చెప్పారట. అందుపై పాతము వైశ్య సంఘము వారు తామే పందిరి అరటి స్తంభములను విప్పేశారట.

ఎస్టేటువారు యీనాటి పనులు చేయమని వుత్తర్వులు చేయలేదని, దుండగీడులు వారుపేరుచెప్పి ఈపని చేశారని కొందరంటార్లు. ఇది నిజమైతే ఆ దౌర్జన్యం చేసినవారిపై ఎస్టేటువారు తగుపైన చర్య తీసుకోవలసివుంది. తమపేరుతో యిటువంటివి జరగకుండా తగినంత కట్టుదిట్టం చేయవలసివుంది.

మంత్రులు-గవర్నరు

1937 ఏప్రిల్ 1 తేదినుండి అమలుచేసిన ఆనాటి నూతనచట్టంతో మంత్రులు, గవర్నరు మధ్య సంబంధాలపై ప్రొఫెసర్ కె. టి. షా వ్యాఖ్యానంలో కొన్నిభాగాలు- మంత్రులు తోలుబొమ్మలు: చట్టప్రకారం గవ

50 ఏళ్ల క్రితం ఈవారం

ర్నరుగారు ఇష్టపడితే మంత్రులు కేవలం తోలుబొమ్మలౌతారు. ప్రతికార్యానికి కడపటి నిశ్చయానికి వచ్చేవారు గవర్నరే; ఆయనే చక్రవర్తిగారి ప్రతినిధిగా గవర్నమెంట్‌ను తనపేరుతో నడుపుతారు. అనేక విషయాలలో అతడు మంత్రుల సలహాలు కూడ వడుగనక్కరలేదు. అడిగినప్పటికైనా దానిప్రకారం పాటింపనక్కరలేదు. అంతే కొన్ని విషయాల్లో మంత్రులతో సంప్రదించకుండానే "వారికిష్టమైన వారికారభమి ప్రవర్తింపవచ్చును" అనేకట్టు!

నెల్లూరు మునిసిపల్

మునిసిపల్ ఎన్నికల గురుగురలు అప్పుడే బయల్దేరాయి. నంకృ ఐ, మేకల మూడాన ఓటర్లలో విశ్వమిత్ర సృష్టి జరిగిపోయింది. షుమారుగా వుండినవార్తలో.

• • •

నెల్లూరులో హర్తాలు చిన్న జయప్రదంగా జరిగింది. బజారు, ట్రంకురోడ్డు స్టోన్‌హౌస్‌పేట, సభాపతుల లోని అంగళ్ళు, కాఫీహోటళ్ళు, కిళ్ళీ అంగళ్ళు, అన్ని ఆఫీసులు అన్నీ మూసివేశారు. అందరు కొత్తఇండియా చట్టాన్ని నిరసిస్తున్నారని ఇందువల్ల విదితమైంది.

సుబాసుబోసు

క్షయరోగ సూచనలు

సుభాసుచంద్రబోసుగారు ఎక్సురే పరీక్ష గావించబడిరి. కుడి ఊపిరితిత్తియందు క్షయరోగ చిహ్నములు కన్పడెనని ప్రకటించబడెను.

ప్రభుత్వాఫీసుల్లో పార్టీ సభలా?

నెల్లూరు పి డబ్ల్యు డి ఆఫీసు తెలుగుదేశం పార్టీ ఆఫీసు గా మారిపోయిందా అని సందేహం కలుగుతోంది. లేకుంటే ఆఫీసు ఆవరణంలో తెలుగుదేశం కార్యకర్తల సభలు జరపడమేమిటి? భవనాలపై పచ్చజెండాలు రెపరెపలాడడమేమిటి?

30 తేది రాత్రి పి. డబ్ల్యు. డి. ఆఫీసులో తెలుగుదేశం కార్యకర్తల సమావేశం జరిగింది. మునిసిపల్, జి.ప్ర.ప. ఛైర్మన్లు, గెలిచిన కౌన్సిలర్లు, ఓడిన అభ్యర్థులు మాట్లాడారు. ఈ సభకోసం ఆఫీసులో పచ్చజెండాలతో అలంకరించారు. పసుపు పూలతో, లైట్లతో దేదీప్యమానంచేశారు. ఆదారినపోతూ చూసి, ఇక్కడ ఇంతపెద్ద తెలుగుదేశం పార్టీ ఆఫీసు ఎప్పుడుపెట్టారా అని సందేహం కలిగింది. తర్వాతకాని కలెక్టరు కోలేక పోయాను-అది పి డబ్ల్యు. డి. ఆఫీసని! పార్టీ సమావేశం కోసం ప్రభుత్వకార్యాలయాం నిట్టాదుర్వినియోగం చేయడం దారుణం. ఈ సభ పెట్టడానికి పార్టీ వారిని ఎవరు అనుమతించారో, ఎట్లా యిచ్చారో తక్షణం దర్యాప్తుజరిపి, భవిష్యత్‌లో ఇటువంటివి జరగకుండా నివారించడం అవసరం.

నెల్లూరు -పులిమి రత్నాకరరెడ్డి
మునిసిపల్ కౌన్సిలర్.

మేము-మీరు

మీ వార్తలు ప్రచారంకాదు!

మండల ఎన్నికలముందు మీరుచేసిన ఓటర్ల మనోభావాల విశ్లేషణ కాంగ్రెస్ పార్టీ ప్రచారానికి వుద్దేశించినదని ఒక పాఠకుడు ఆరోపించడం (మార్చి, 27 తేది) సబబుగాలేదు. మీ పత్రికలో ఎన్నికల విశ్లేషణ చాలా విమర్శనాత్మకంగా వ్రాసినట్లుంది. నిజంగా "కాంగ్రెస్ వేవ్" తిరిగివచ్చిందా అన్పించేంత వాతావరణం అనాడు జిల్లాలో అలముకుని వుండింది అన్నిపత్రికలూ ఆరీత్రకారం ఊహాగానాలుచేశాయి. కానీ అనుకున్నదొకటి, అయ్యింది ఒక్కటి

మూడేళ్ల కాంగ్రెసు చరిత్రలో నెల్లూరు జిల్లావరకు జమీన్ రైతు చరిత్రకూడా ముడిపడివున్నందువల్ల, కాంగ్రెస్‌పట్ల సానుభూతితో, అభిమానంతో అనుకూల వార్తలు వ్రాశారు మీరు. పెద్ద పెద్ద పత్రికలు అధికారపార్టీకి బాకాలు వూదడంలో పోటీలు పడుతున్నప్పుడు, మొదటినుంచి ఒకే దృక్పథంతో, ఒకే అభిప్రాయంతో మీరు వుండడం నిజంగా అభినందించవలసిన విషయమే! జైఆంధ్ర ఉద్యమంలోకూడా మీరు జడే నిర్భీకతతో, నిర్భయరీతిలో వ్యవహరించారు. ఈరోజు మనకు కావలసింది గమ్మత్తైన నిజాన్ని నిర్భయంగా చాటిచెప్పగల జమీన్‌రైతువంటి పత్రికలే!

నెల్లూరు -వి. భవానిశంకర్.

ఏది "మిథ్య" కాదు?

ముఖ్యమంత్రి "కేంద్రం మిథ్య" అని తరచుగా ఉద్ఘాటిస్తున్నారు. కానీ అది ఎట్లా మిథ్య అయిందో, ఎందుకు మిథ్య అయిందో చెప్పేవారు లేరు!

'నేను' అనేవాడు ఏర్పడాలంటే శరీరంలోని అన్ని అవయవాలు, మానవ

జనవాణి

లక్షణాలు వుండాలి. అవి లేకుంటే 'నేను' అనేది మిథ్య! అలే రాష్ట్రాలన్నీ కలిపి కేంద్రమౌతుంది; జిల్లాలన్నీ కలిస్తే రాష్ట్రమౌతుంది. అందువల్ల కేంద్రం మిథ్య అయితే రాష్ట్రమూ మిథ్యే! కేంద్రానికి ఎల్లలు లేవనడం మూర్ఖత్వం. ఎన్టీ రామారావు తన పిచ్చితనంతో తెలుగు ప్రజల పరువు తీయరాదని విజ్ఞప్తి చేస్తున్నాము.

నెల్లూరు -ఎస్. రామారావు

కొత్తభావాలు, పాతఅనుభవాల మధురోపహారం - 'స్వప్నహారం'

జీవితంలో సంతరించిన అనేక అనుభవాలను పంచిందుకొని, అనేక భావాలను మదిలో చింతించుకొని, దాని అంద స్వంగా కవితా ప్రాంగణంలోనికి అడుగిడినవారు డాక్టరు జెలవాడ గోపాలరెడ్డిగారు. ఒక దశాబ్దంలో కవనమూరు గ్రంథాలను ప్రకటించిన కీర్తి వారికి దక్కినది. స్వతంత్ర భావాలను, వచన కవితలో ముక్తకాలుగా రచించబడిన వారి గ్రంథావళిలో, 'స్వప్నహారము' పేరిట సంపుటము ఇందు స్వప్నమాలం, నేడు, చిదిరలు, అనే మూడు భాగములు కలవు. స్వప్నమాలనే వారు 'అత్తరమంజరి' అన్నారు. ఒక విషయం వివిధ దృక్పథాల్లో వింతవింతలుగా భావింపబడి, వర్ణించబడినదో అది ఉత్ప్రేక్షాలంకార మగును. నిద్రావస్థలో ఇది చెడి స్వప్నాన్ని శాస్త్రవేత్తలు, సాహిత్య పరంగా వివిధాలుగా భావించి విశ్లేషించారు శ్రీ రెడ్డిగారు. 74 కవితల్లో అలరారినవి. తమత్కారంతో తెలవారినవి.

> **గ్రంథ సమీక్ష**
>
> రచయిత:
>
> డా॥ జెలవాడ గోపాలరెడ్డి
>
> వెల: 8 రూపాయలు
>
> ప్రతులకు: ఆంధ్ర సారస్వత పరిషత్తు, తిలక్ రోడ్డు హైదరాబాదు
>
> సమీక్ష:
>
> శ్రీ సురభి నరసింహం

కాళిదాసుకు ఉపమాలంకారంవలె శ్రీ రెడ్డిగారికి ఉత్ప్రేక్షాలంకారం అభిమాన పాత్రము. వీరి రచనలకు ఛందోనియమాలతో నిమిత్తంలేదు. భావసౌందర్యాన్ని ఎంతవరకు ఆవిష్కరించదలచుకొంటారో, అంతవరకూ వచనకవితలల్లు వారు. స్వప్నమాలలో కొన్ని కవితలు రెండు పంక్తులలోను, కొన్ని మూడు పంక్తులలోను, 4, 5, పంక్తులలోను రచింపబడినవి.

మనిషి జీవితం జాగ్రత్, నిద్ర, స్వప్న, అవస్థలతో గడుస్తుంది. జాగ్రదవస్థలో పొందిన అనుభూతులు, స్వప్నావస్థలో మేలుకొంటాయి. సుందర దృశ్యాలను దర్శింపచేస్తాయి. మనం ఇంటలో విన్నవి, చిన్నవి, కననివి, కలలో దర్శిస్తాం, కల మధురానుభూతుల అల, స్వప్నానుభూతి కలగన్నవానికే చెందుతుంది. అది కవి

—కొరవ 11వ పేజీలో

కావలి మునిసిపాలిటీ బూతువారీ ఓట్ల వివరం

1

చెల్లిన ఓట్లు:	1014
పోట వెంకటేశ్వరరావు (కాం)	551
షేక్ అబ్దుల్ రహీమాన్ (తెదే)	463

2

చెల్లినవి:	911
గోమగుంట రామకృష్ణ (సి పి.ఎం.)	411
దేగా నారాయణ (కాం) 384, సమార్థి కోటేశ్వరరావు (బిజెపి) 116.	

3

చెల్లినవి:	1046
జోవంకి మాలకొండయ్య (తెదే)	600
సమార్థి మోహన్ (కాం)	446

4

చెల్లినవి:	1144
వల్లూరు రామమూర్తి (కాం)	572
పిటిటి ప్రసాదరావు (తెదే)	572
(టాస్‌లో కాంగ్రెస్ అభ్యర్థి విజయం)	

5

చెల్లినవి:	1055
టి. దశరథరామయ్య (తెదే)	681
బి. శ్రీనివాసరావు (కాం)	374

6

చెల్లినవి:	826
బి. శ్రీనివాసులు (కాం)	501
షేక్ ఖాదర్‌హుస్సేన్ (తెదే)	325

7

చెల్లినవి:	843
జనాయత హుస్సేన్ (కాం)	403,
పఠాన్ గౌసేఖా (సి పి ఎం) 368; బి. రంగనాధరావు (బిజెపి) 68; టి. సురేష్ కుమార్ (స్వ) 4.	

8

చెల్లినవి:	820
అళ్ళూరు నాగేశ్వరరావు (కాం)	422
చినకొండయ్య (తెదే) 344; మేడికొండ సుకుమార్ (జ) 54.	

9

చెల్లినవి:	1081
తొమ్మా కోదండం (తెదే)	505
సెట్టిపల్లి తిరిపాలు (కాం) 481; ఎల్లంటి కుమార్ (స్వ) 95.	

10

చెల్లినవి:	871
దేపూరు తిరుపాలు (కాం)	369
డి. రామయ్య (తెదే) 251; దేపూరు కొండయ్య (స్వ) 204; డి. హజరత్తయ్య (స్వ) 47	

11

చెల్లినవి:	823
బి. జయమ్మ (తెదే)	448
టి. ఆదిలక్ష్మమ్మ (కాం)	315;
పి. విజయలక్ష్మి (జ)	60;

12

చెల్లినవి:	593
కె. ప్రతాప్ (కాం):	308
కర్రెద్దుల జయపాల్ (స్వ)	195
వై. శ్రీనివాసులు (తెదే)	90

13

చెల్లినవి:	982
షేక్ రంతుల్లా (కాం)	532
పఠాన్ హుస్సేన్‌ఖాన్ (తెదే)	380
పఠాన్ అయూబ్‌ఖాన్ (స్వ	70)

14

చెల్లినవి:	750
కలికి శ్రీనివాసులురెడ్డి (కాం)	371
కె. నాగరాజ (స్వ) 167; బి. శేషయ్య (తెదే) 114; ఎ. రాధాకృష్ణయ్య (స్వ) 96; కె. నరసింహం (స్వ) 2	

15

చెల్లినవి:	820
పి. కృష్ణమూర్తి (తెదే):	324
కె. వెంకటసుబ్బారెడ్డి (కాం)	306
ఎ. శేషుప్రసాద్ (బి జె పి)	190

16

చెల్లినవి:	1033
గ్రంధి యానాదిసెట్టి (కాం):	695
యక్కల రామప్రసాద్ (తెదే) 266; యక్కల వెంకటేశ్వర్లు (బిజెపి) 51; పి. బాబూరావు (స్వ) 21.	

17

చెల్లినవి:	899
అన్నూరు మస్తానయ్య (తెదే)	569
ఆమ్మ పిచయ్య (కాం)	330

18

చెల్లినవి:	1107
నెరళ్ళ ధనలక్ష్మి (తెదే)	685
యమ. శ్యామల (కాం) 288, యం. రాజమ్మ (స్వ) 134.	

—కొరవ 10వ పేజీలో

బందరు డిస్ట్రిక్టు మునసబు కోర్టులో

ఒ. ఎస్. నం. 47/80 — ఇ. పి. నం. 16/85

రేవతి రాధాకృష్ణమూర్తి —డి.హో.

గంధం గోపాలకృష్ణమూర్తి —జె డి.ఆర్.

ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తులు పై కోర్టువారి వల్ల తేది 1-6-87 ఉదయం 10-30 గం॥ లగాయతు బహిరంగముగా వేలం వేయబడును.

కృష్ణా డిస్ట్రిక్టు కపుకరం సబ్-రిజిష్ట్రారువారి యిలాకా బందరు తాలూకా వద్దమన్నారు గ్రామములో యున్నటువంటిన్ని, ఈ నంబరు జె. డి. ఆర్.కు సంపూర్ణ స్వాధీన హక్కుభుక్తములు కలిగినటువంటిన్ని ఈ నంబరు డిక్రీ బాకీ క్రిందకు జప్తు అయినటువంటిన్ని వేలం కావలసి వటువంటిన్ని స్థిరాస్తి వైనం ఆర్. ఎస్. నం 482/1 య. 4-18 టు అనగా 1.692 హెక్టార్ల శేరీ పల్లం భూమికి హద్దులు:

తూర్పు అడపా భీమంగారి భూమి, దక్షిణం పంట బోదె పడమర గంధం సూర్యకాంతమ్మ ఉత్తరం పి. డిబ్బ్య, డి కాల్వ ఈ హద్దుల మధ్య వుండుయున య. 4-18 టు అనగా 1.692 హెక్టార్ల శేరీ పల్ల భూమి వాది కిమ్మత్తులు రు. 5000/-లు జె.డి.ఆర్ కు సంపూర్ణ స్వాధీన హక్కుభుక్తములు కలిగియున్నది.

శిస్తు యకరము 1-కి రు. 32/-లు చొప్పున

1) ఇ.సి. దాఖలా 1వ ఎంట్రీ జప్తు షెడ్యూలు దాఖలా 13-5-70 తేదీన రు 500/-లు గంధం పాండురంగ రావుగారు గవర్నమెంటువారి వద్ద నెల 1-కి నూటికి రు. 6 శాతం చొప్పున 5 సంవత్సరములలో తీర్చే లాగున అగ్రికల్చర్ లోను అయివున్నది. సదరు లోను తీరిపోయినది గనుక లోబడవలసినదవసరంలేదు.

2) ఇ.సి. దాఖలా 2వ ఎంట్రీ జప్తు షెడ్యూలు దాఖలా 13-5-70 తేదీన గంధం పాండురంగారావుగారు గవర్నమెంటువద్ద పై లోను బాకీకి హామీగా ఈ జప్తు ఆస్తి ఇవ్వబడినది. కావున సదరు లోను తీరిపోయినది కావున లోబడవలసినదవసరంలేదు.

3) ఇ సి. దాఖలా 3వ ఎంట్రీ జప్తు షెడ్యూలు దాఖలా 18-1-72 తేదీన పెడన గ్రామంలోగల వద్దమన్నారు సహకార భూమి తనఖా బ్యాంకువారివద్ద రు. 5000/-లు అప్పు పుచ్చుకొని అందుకు 100 కి సంవత్సర మునకు రు. 9/-లు చొప్పున సాలు 1 కి రు. 833-95 పైసలు చొప్పున తీర్చేలాగున గంధం గోపాలకృష్ణమూర్తి వగైరాలు అస్వాధీనపు తనఖా దస్తావేజు వ్రాయించి యిచ్చినారు. సదరు తనఖా తీరిపోయినది. కావున లోబడవలసినదవసరంలేదు.

4) ఇ సి. దాఖలా 4వ ఎంట్రీ జప్తు షెడ్యూలు దాఖలా 12-1-76 తేదీన వద్దమన్నారు సకలార్థ సహకార పరపతి సంఘం వారివద్ద గంధం గోపాలకృష్ణమూర్తి రు. 3500/-లు అప్పు పుచ్చుకొని అస్వాధీనపు తనఖా దస్తావేజు వ్రాయించి యిచ్చినారు. సదరు తనఖా తీరిపోయినది కావున లోబడవలసినదవసరంలేదు.

5) ఇ.సి. దాఖలా 5వ ఎంట్రీ 14-6-77 తేదీన వద్దమన్నారు సకలార్థ సహకార పరపతి సంఘం వారివద్ద గంధం గోపాలకృష్ణమూర్తి రు. 8000/-లు అప్పు పుచ్చుకొని అస్వాధీనపు తనఖా దస్తావేజు వ్రాయించి ఇచ్చినారు సదరు తనఖా తీరిపోయినది. కావున లోబడవలసినవసరం లేదు.

6) ఇ. సి. దాఖలా 6వ ఎంట్రీ జప్తు షెడ్యూలు దాఖలా 24-4-82 తేదీన చెందు వెంకటేశ్వరరావుగారి పేర గంధం గోపాలకృష్ణమూర్తిగారు రు. 18200/-లు జప్తు షెడ్యూలు దాఖలా ఆస్తిలో య 4-18 లో య 3-00 లు దాన సెటిల్‌మెంటు దస్తావేజు వ్రాయించి యిచ్చినట్లు కనబడుచున్నది. సదరు దస్తావేజు ఈ జె.డి ఆర్. లాలోచిగాను, బినామీగాను డిక్రీలు ఎగవేయవలెననే దురుద్దేశ్యముతో వ్రాసిన దస్తావేజు కావున సదరు దస్తావేజులోని అంశములు చెల్లనేరవు.

7) ఇ.సి. దాఖలా 7వ ఎంట్రీ ఆర్.ఎస్. నం. 482/2 య 0-89 సెంట్లు పెడనలో గల వద్దమన్నారు లాండ్ మార్టుగేజ్ బ్యాంకువారివద్ద రు. 6000/-లు అప్పు తీసుకొని సదరు మొత్తమునకు సంవత్సరము 1 కి నూటికి రు. 12-50 పైసలు చొప్పున వడ్డీతో సాలు 1 కి రు. 1480-08 పైసలు చొప్పున 6+6 సంవత్సరములలో తీర్చే ఈ జె డి. ఆర్. అతని సోదరుడు అయిన గంధం పాండురంగారావు వగైరాలు ఏకస్థులై వ్రాయించి యిచ్చిన అస్వాధీనపు తనఖా దస్తావేజు అయి వున్నది. సదరు తనఖా ఈ జప్తు ఆస్తికి సంబంధించినది కాదు.

8) ఇ. సి. దాఖలా 8వ ఎంట్రీ ఈ జె డి. ఆర్. వద్దమన్నారు ప్రాథమిక అగ్రికల్చరల్ కోపరేటివ్ సొసైటి వారివద్ద 20-5-82 తేదీన రు. 12000/-లు అప్పు పుచ్చుకొని సదరు ఆర్. ఎస్. నం. 483/1 ఆస్తిని తనఖా యుంచినాడు కావున సదరు తనఖా తీరిపోలేదు. కావున లోబడి వేలం కావలయును.

9) ఇ. సి. దాఖలా 9వ ఎంట్రీ జప్తు షెడ్యూలు దాఖలా 3-9-69 తేదీ ఈ జె. డి. ఆర్. గవర్నమెంటువారివద్ద రు. 900/-లు అప్పు పుచ్చుకొని అందుకు నూటికి సంవత్సరమునకు 8 శాతం చొప్పున వడ్డీతో 5 సంవత్సరములలో తీరుమానించేలాగున అగ్రికల్చర్ లోను దస్తావేజు అయి వున్నది. సదరు లోను తీరిపోయినది లోబడవలసినవసరంలేదు.

10) ఇ.సి. దాఖలా 10 ఎంట్రీ జప్తు షెడ్యూలు దాఖలా 3-9-69 తేదీన ఈ జె.డి ఆర్. గవర్నమెంటువారివద్ద రు 900/-లు అప్పు పుచ్చుకొని అందుకు నూటికి సాలు 1 కి 6 శాతం చొప్పున వడ్డీతో 5 సంవత్సరములలో తీరుమానించేలాగున అగ్రికల్చరల్ లోను దస్తావేజు అయివున్నది సదరు లోను తీరిపోయినది. కావున లోబడవలసినవసరంలేదు.

11) ఇ సి దాఖలా 11వ ఎంట్రీ ఆర్. ఎస్. నం. 482/2 య 0-89 టు ఆస్తిని గంధం పాండురంగారావుగారి సోదరుడు అయిన ఈ జె డి ఆర్. ఏకస్థులై 16-10-84 తేదీన పెడనలో గల వద్దమన్నారు సహకార వ్యవసాయాభివృద్ధి బ్యాంకువారి వద్ద రు. 5200/-లు అప్పు తీసుకొని సాలు 1 కి నూటికి రు. 12-50 పైసలు చొప్పున వడ్డీతో సంవత్సరమునకు రు 1730-09 పైసలు చొప్పున తీర్చేలాగున అస్వాధీనపు తనఖా దస్తావేజుల వ్రాయించి యిచ్చినారు. సదరు ఆస్తి ఈ జప్తుకు సంబంధంలేదు.

పి. సీతారామారావు

డి.హో. తరపు అడ్వకేటు

శాసనసభ్యులున్న చోట్ల కాంగ్రెస్ ఓట్లు తగ్గాయి!

జిల్లా మండల ప్రజా పరిషత్తుల మునిసిపాలిటీలలో కాంగ్రెస్ తుడిచిపెట్టుకొని పోయిన తర్వాత ఈ ఓటమికి కారణాలేమిటి, భవిష్యత్తులో పార్టీని పటిష్టం గావించుటకు తీసుకోవలసిన చర్య లేమిటి అని జిల్లా కాంగ్రెస్ కార్య

వర్గాన్ని పిల్చి చర్చించవలసిన జి.కాం. అధ్యక్షుడు శ్రీ కె. వి. సుబ్బారెడ్డి పత్రికల వాళ్ళను పిలిచి ఫలితాలకు సంబంధించి తన నిర్ణోషిత్వాన్ని గూర్చి మాత్రం, అదీ సంజీవరెడ్డిగారి సాక్షిగా, ఆవేదనతో ఆవేశంతో వివరణ యిచ్చుకోవడం విచిత్రంగానే వుంది.

తనమీద వచ్చిన ఆరోపణలను, అపవాదులను ఖండించుకోవడంలో తప్పు లేదు: కాని జిల్లా కాంగ్రెస్ కార్యవర్గాన్ని కూడా సమావేశపరచి ఎన్నికల ఫలితాలను గూర్చి చర్చించివుంటే బాగుండేది. అదీ సంజీవరెడ్డిగారు సుబ్బారెడ్డిగారికి అటువంటి మంచి సలహా యిచ్చివుండరు; అస్తే సుబ్బారెడ్డి తన గుప్పెట్లో వుంచడు

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రికలకెక్కడం ఎందుకు?

గదా! జక్కడ గమనించదగిన ముఖ్య విషయం ఇంకొకటిగూడావుంది. సుబ్బారెడ్డిమీద విధులకు సంబంధించి కాంగ్రెస్ వారుఎవ్వరూ పత్రికలకెక్కలేదు. ప్రకటనలుచేయలేదు. అటువంటప్పుడు సుబ్బారెడ్డిగారుమాత్రం ఆవిషయాన్ని పత్రికలకెందుకు తీసుకపోవాలి?

విధులకు సంబంధించి విచారం చెప్పగలిగినవారు, సందేహాలను నివృత్తి చేయగలిగినవారు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జలగం వెంగళరావుగారు: కేంద్ర రాష్ట్ర కాంగ్రెస్‌తో ఆయనకంటే మించి శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి వెంకటకృష్ణారావుగారు|అభ్యర్థుల జీవ్యదానికి రెండు లక్షల రూపాయలు, అందులో తగ్గినగాలకు నలభైవేలు రూపాయలు కె. వి. సుబ్బారెడ్డిగారివద్ద ఇదువరకే జిల్లాలో అనుకోవడం జరిగింది. ఆ సమయంలో ఒక జనరల్ అభ్యర్థిపక్షంగాపోయి సుబ్బారెడ్డిగారిని ఒకరు సహాయం అర్థించినపుడు అడుబ్బు హరిజన, గిరిజన అభ్యర్థులకు వుద్దేశించినది, జనరల్ సీట్లలో పోటీచేసేవారికి కాదని ఆయన చెప్పినట్లు అవ్యక్తి అక్కడే చెప్పారు; ఇప్పుడూ చెప్తున్నారు. కాని ఎస్.సి లు, ఎస్ టి లకు పైసా ఇవ్వబడలేదు, అంతా జనార్దనరెడ్డి చూస్తారని వెంగళరావుగారు తనతో చెప్పినట్లు సుబ్బారెడ్డిగారు పత్రికల వారితో అన్నారు కాని జనార్దనరెడ్డిమీద పెట్టిన భారం జి. ప్ర. ప. మండలాలలో విజయావంతరం, నెల్లూరు మునిసిపల్ ఎన్నికలకు సంబంధించినదని తెలిసింది.

సుబ్బారెడ్డిగారు పత్రికలవారితో తాను నిర్దోషినని బహిరంగపరచుకొని తెలియపర్చిన సమయంలో ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ హనుమంతరావు నెల్లూరుకువచ్చారు: ఆయన పత్రికలవారితో ఇట్లు గుర్తించినట్లు చెప్పారు- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల ద్వారాకుండటానికి అభ్యర్థులకు నిధులను ఇచ్చిందని నిజం నిజం అన్నారాయన. ప్రజా పరిషత్తు ఎన్నికలలో కాంగ్రెస్ ఓటమిని గూర్చి తర్వాత జరిపేటందుకు ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం ఒక కమిటీని నియమించబోతున్నదని, ఆ కమిటీయే ఈ నిధుల విషయంకూడా విచారణ జరపగలదని హనుమంతరావుగారన్నారు.

మేము మా హైదరాబాదు విలేఖరిని అడిగాము. ప్రతిజిల్లాకు వెంగళరావుగారు నిధుల సమకూర్చారనేది తనకు ఖచ్చితంగా తెలుసునని, అన్ని జిల్లాలకు ఇచ్చినపుడు నెల్లూరుజిల్లాకు మాత్రం ఎందుకు ఇచ్చివుండరు అని ఆయన ప్రశ్నించాడు. నెల్లూరు విషయం ప్రత్యేకంగా తనకొక్కని చెప్పగలవన్నారు.

సుబ్బారెడ్డిగారు వెలిబుచ్చిన అభిప్రాయాల తరువాతవారు అయోమయం.

—తరువ 7వ పేజీలో

కలిగిరిలో పొగాకు బోర్డుకు దళారీల మార్గదర్శకత్వమా?

రైతులనుంచి పొగాకు కొనుగోలుచేయడానికి ఇటీవల కలిగిరిలో పొగాకుబోర్డు ఒక సెంటరు తెరిచింది. అయితే ఇందులో రైతులకు గిట్టుబాటుధర చెల్లించడంలేదని, అక్కడకూడా దళారీల తయారై వారు చెప్పినవారికి అధికరేట్లు ఇస్తున్నారని, రైతులను పీడిస్తున్నారని ఒకయనరైతు వాపోతున్నారు.

కలెక్టరుగారూ-50 గ్రామాల రైతుల సమస్య ఇది: మీరొకసారి స్వయంగా వెళ్ళి చూచిరాకూడదా?

బుచ్చి సర్టిఫికేట్లు

అటెండెన్సు తగ్గిన స్కూలుపిల్లలకు మెడికల్ సర్టిఫికేట్లు పన్నెండు రూపాయల లెక్కన విక్రయిస్తున్నారట-ఒక డాక్టరుగారు! పసిపిల్లలతోకూడా వ్యాపారంచేయాలటండి- సిగ్గు లేకుంటేరా!

బుచ్చి కార్డుల గోల్మాల్

బుచ్చి టౌనలో కొత్త రేషనుకార్డుల పంపిణీ అధ్వాన్నంగా జరిగిందట, పాత కార్డులున్న వారికికూడా కొందరికి అందలేదట; ఇళ్ళు మారినవారి గతి ఇంతేనట గొడవగొడవగా వుందని ఎమ్మార్వోకి

జిల్లావార్తలు

చెప్తే, ఆయన తెల్లంకొట్టిన రాయిలా విని ఊరుకుండిపోయారట

కోవూరు స్కౌట్లు తోటసేద్యం

కోవూరు బి ఎస్ సి జూనియర్ కాలేజి స్కౌట్ విద్యార్థులు పాటూరులో ఫల, కూరగాయలతోటల పెంపకంలో శిక్షణ పొందారట శ్రీ చిట్టమూరు గోపాలకృష్ణారెడ్డి విద్యార్థులచేత పార, పలుగు పట్టించి సేద్యం చేయించారు

గంగపట్నంరోడ్డు గోడు

ఇందుకూరుపేట మండలం గంగపట్నం-రాముడుపాళెం గ్రామాలమధ్య రోడ్డు అధ్వాన్నం దరుర్మార్గంగా వుందని శ్రీ కె రామసుబ్బారెడ్డి వ్రాస్తున్నారు రోడ్డు రెండుప్రక్కలా వాననీరు కోసేయడంవల్ల బస్సులో పోతుంటే గుండె దేకారెత్తి పోతుందంటారాయన. వెనుకసీటులో కూర్చుంటే గుంటల్లోపడ వెన్నుపూస విరిగిపోతూందట.

ఆర్ అండ్ బి. అధికారులను ఈ బస్సుల్లో కూర్చోబెట్టి నాలుగుసార్లు తిరిగే శిక్షవిధించే పుణ్యాత్ములెవరైనా వుంటే ఎంతబాగుండునో....!

చేడిమాల ఇళ్లఫిర్యాదు

చిల్లకూరు మండలంలోని చేడిమాల గ్రామంలో శాశ్వత గృహనిర్మాణపథకం నిర్వహిస్తున్న ఒక ఇంజనీరుగారు, ఆ పేద హరిజనులను ఒడకాడించి. ఊపిరి తీస్తున్నారని ఫిర్యాదు - ఇటుకరాళ్ళు

తరువ 7వ పేజీలో

నారాయణ కోచింగ్ సెంటర్

(12వ పేజీ తరువ)

197 వై వి ఎస్ గురుమూర్తి (కంప్యూటర్)
198 పి పార్థసారథి (కంప్యూటర్
199 ఎస్ కె ఎం డి గౌస్(కంప్యూటర్)
200 జి వి ఆర్ ఆదిశేషరావు ce
201 పి శ్రీనివాసులు ce
(భీమవరం)
202 ఎం వి ఎస్ ప్రసాద్ ece
203 కె క్రిష్ణమోహన ece
(కర్నూలు)
204 జి మాలతి c e
205 డి శంకర్‌రెడ్డి ce
206 బి మల్లీశ్వరరావు e c e
207 సి రవీంద్ర e c e
208 కె సాయికుమార్ m e c
209 డి అనిత c e
210 ఎస్ బాలమురళీకృష్ణ m e
211 వి శ్రీనాథ్ e c e
212 ఆర్ ఎన్ ఎన్ ఆర్ కె ప్రసాద్ e c e
213 డి దినేష్‌రెడ్డి m e c
214 పి మధుబాబు e c e
215 పి అబ్దుల్‌ఖయ్యూం m e c
216 ఎస్ బాలమురళీకృష్ణ c e
217 సిహెచ్ వెంకటేశ్వరరావు e c e
(బాపట్ల)
218 వి చంద్రమోహన e c e
219 పి మధుసూదన e c e
220 సిహెచ్ సంజయ్‌కుమార్ e c e
221 ఆర్ వి క్రిష్ణయ్య e c e
222 పి ప్రేమ్ సాగర్ m e c
223 కె బలరామిరెడ్డి m e c
224 కె సురేష్ m e c
225 వై వి క్రిష్ణారెడ్డి e c e
226 బి వెంకటేశ్వరరెడ్డి m e c
227 బి వి రెడ్డి m e c
228 ఎం ప్రసాద్ c e
229 కె వి రవికుమార్ m e
230 సి రవీంద్రకుమార్ c e
231 బి వి సూర్యప్రసాద్ c e
232 పి కోదండరామిరెడ్డి c e
234 పి శ్రీనివాసరావు c e

కొత్తగా తెలిసిన మరికొందరి వివరాలు :

(కడప కె ఎస్ ఆర్ ఎం)
జి కిషోర్ e c e
మురళీమోహనకృష్ణ m e
బి అంజిరెడ్డి c e
పి శివశంకర్ m e
బి మనోజ్‌కుమార్ c e

బి డి చక్రవర్తి c e
వై వి చంద్రారెడ్డి c e
పి మహేష్‌రెడ్డి c e
ఎస్ బాలమురళీకృష్ణ c e
కె శ్రీనివాసుల్‌రెడ్డి c e
బి గిరిధర్ c e
డి నాగేంద్రప్రసాద్ c e
రాజేష్ e c e
డి భూపతి e c e
మనూర c e
(గుంటూరు)
జి నాగేంద్రరావు c e
మోహనకుమార్ c e
జి సురేష్‌బాబు c e
పి మధుసూదనబాబు e c e
(సిద్ధార్థ)
కె మోహన m e
కె వి మురళీమనోహర్ m e
వి కేశవరావ్ e c e
జి శ్రీనివాసరావ్ e c e
(విద్యానగర్)
సిహెచ్ సురేష్‌బాబు e c e
శ్రీకళ e c e
ఎస్ అమర్‌బాబు e c e
కె వి సుబ్రమణ్యం e c e
ఎం అప్పన్నరెడ్డి e c e
బాలాజీ c e
రాజాబాబు c e
ఎ ఐగేష్ c e
పి రవికుమార్ m e
మురళి m e
వి ప్రకాశ్ c e
సి ప్రతాప్ c e
ఎం రంగనాథరావ్ m e
పి రవిచంద్ర c e
కె శ్రీనివాసప్రసాద్ c e
మహ్మద్ c e
ఎన విజయానంద్ c e
జి వెంకటేశ్వర్లు c e
ఎస్ కె గౌస్‌బాషా c e
(చిలకలూరిపేట) (సి ఆర్ ఆర్)
ఎం ఎల్ విజయకుమార్‌రెడ్డి c e
ఎస్ మాలకొండయ్య e c e
సి ర c e
పి ఖలీల్ అయ్యూం e c e
సోమసుందర్
వెంకటేశ్వరరెడ్డి e c e
ఎం శ్రీధర్ m e
ఎ చంద్రశేఖర్ m e
హరినారాయణ
కె ఎస్ లోకనాథరెడ్డి m e

నెల్లూరు ముచ్చట్లు
విహార్యకుడు

రెవెన్యూమంత్రి రెండువారాల మకాం!

జిల్లా ప్రజాపరిషత్ ఎన్నికల విజయోత్సాహం కాకోలు - రెవెన్యూమంత్రి శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఏప్రిల్ నెలంతా నెల్లూరు జిల్లాలోనే మకాం చేస్తున్నారు. 7 తేది ఉదయం వస్తున్నారు 21 తేది వరకు గ్రామ గ్రామం తిరుగుతారట. ఈ రెండువారాలూ రాష్ట్ర సచివాలయం నెల్లూరు ఆర్ అండ్ బి అతిథిగృహానికి తరలితేస్తే పోలేదా!

ప్రమాణ స్వీకారాలలో అపశృతులు

మునిసిపాలిటీల ప్రమాణ స్వీకారోత్సవాల ముహూర్త నిర్ణయం బాగున్నట్టు లేదు. జిల్లాలోని మూడూ అపశృతులతోనే ప్రారంభమైనాయి.

నెల్లూరు ఛైర్మన్ శ్రీ టి రమేష్ రెడ్డిచేత కలెక్టర్ శ్రీ జన్నత్‌హుసేన్ ప్రమాణపత్రం చదివించారు. ఆఫీసు ఆవరణంలో జనం ముందు జరిగింది ఉత్సవం. కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం మొదలు కాబోయేముందు, శ్రీ ఉదయగిరి నరసింహులుగౌడ్ అనవసర వివాదం సృష్టించి, అనంతర్య ఉద్రేకం ప్రదర్శించడంతో కలెక్టర్ ఖిన్నులై సభనుండి లేచి వెళ్లిపోయారు. ఛైర్మన్ ఆ తంతు ముగించడానికి యత్నించినా సాఫీగా జరగలేదు. నాలుగులైన్ల ప్రమాణపత్రం చదవడానికి కొన్ని అర్ధ ఘడియ పాట్లు చూస్తే వీరా మన ప్రతినిధులని సిగ్గు కల్గింది కాంగ్రెస్ కౌన్సిలర్లు 16 మంది మాత్రం మూకుమ్మడిగా చదివి స్వీకరించారు.

ఆ సాయంత్రమే రమేష్‌రెడ్డి పత్రికలవారిని పిల్చి, చేపట్టిన పదవికి గౌరవం

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

నెల్లూరు టౌన్ బ్రాంచి - నెల్లూరు.

బంగారు వేలం ప్రకటన

దిగువ తెలుపబడిన నంబర్లుగల బంగారు నగలు 8-4-87, 9-4-87 మరియు 10-4-87వ తేదీలలో సాయంత్రం 4 గంటలకు, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, నెల్లూరు టౌన్ శాఖ కార్యాలయ ఆవరణలో బహిరంగముగా వేలము వేయబడును, కావున వేలములో పాల్గొనదలచినవారు వచ్చి పాల్గొనవచ్చును. ఇతర వివరములకు క్రింది చిరునామా ప్రకారము వచ్చి కలుసుకోండి. వేలము ఎలాంటి కారణములు తెలుపకుండ తిరస్కరించుటకును, మరియు వేలము తేది వాయిదా వేయుటకును బ్యాంకువారికి సర్వ హక్కులు గలవు.

AG. Gold Loans
13/162. 165, 182, 279, 288, 492, 14/260
270, 403, 573, 596, 15/84, 85, 172. 197
220. 359, 381, 474, 563, 657, 668, 671
686, 706, 742, 837, 863, 961, 981, 1038
1050, 1066, 1090. 1124, 1135, 1194, 1370
1410, 1414, 1572, 1606 1638, 1671, 1707
16/41.

PGL 13/209-A, 453, 15/25, 122, 179, 403, 485. 578,

-బ్రాంచి మేనేజరు.

రమేష్‌రెడ్డి చేత ప్రమాణస్వీకారం చేయిస్తున్న కలెక్టర్ జన్నత్ హుస్సేన్

చేకూరుస్తానని చెప్పారు. ఫిర్యాదుల సెల్ ప్రారంభించి ప్రజల సమస్యల పరిష్కారం త్వరితగతిన జరిగేట్లు చూస్తానన్నారు.

కావలిలో ప్రభారదనాయుడు, తెలుగుదేశం, సి. పి. ఎం. కౌన్సిలర్లు ప్రజలఎదుట ప్రమాణాలు స్వీకరిస్తే, కాంగ్రెసువారులు పేచీపెట్టుకొని కౌన్సిల్ హాల్‌లో ఆ 'తంతు' పూర్తిచేశారు. గూడూరులో శ్రీమతి పద్మావతి ప్రమాణ స్వీకారోత్సవానికిగూడా అభ్యంతరాలు వచ్చాయిగాని, అధికారుల సమయస్ఫూర్తివల్ల సాఫీగా జరిగిపోయింది.

వైస్ ఛైర్మన్లు

నెల్లూరు మునిసిపల్ వైస్ ఛైర్మన్‌గా 3 తేది ఉదయం శ్రీ పట్టా బలరామరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ చిరు పదవైనా తమ చెయ్యిదాటలేదంటే తమకుండేవారికి రాకపోతుందా అన్న ఆశతో వుండిన అనేకులవారికి నిరాశే మిగిలింది.

మార్క్సిస్టులకూడా పెద్ద ప్రయత్నం చేశారు ఫలించలేదు. కాంగ్రెస్ కౌన్సిలర్లు ... వున్నారు.

* * *

కావలి వైస్‌ఛైర్మన్ పదవికి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ గ్రంధి యానాదిశెట్టి మూడు ఓట్ల మెజారిటీతో ఎన్నికైనారు. ఆయనకు 17 ఓట్లు రాగా, ఆయనతో పోటీచేసిన తె. దే. అభ్యర్థిని శ్రీమతి ధనలక్ష్మికి 14 ఓట్లు వచ్చాయి.

* * *

గూడూరులో స్వతంత్ర అభ్యర్థి ఎం. మోహనరెడ్డి పత్రిపక్షాల సహాయంతో గెలిచారు.

జి. ప. లో ఏ. సి.

జిల్లా ప్రజాపరిషత్ ఛైర్మన్ గదిని కాదు, సమావేశ మందిరంగూడా ఎయిర్ కండిషన్డ్ చేశారు. సభ్యుల ఉద్రేకాల్ని శీతలమైన గాలితో చల్లబరచాలనేమో!

మండలాధీశుల విరహావస్థ

తాళికట్టడం పూర్తయినా, కోరనానికి పిలుపురాని పెండ్లికొడుకులవలె విరహాగ్నితో వేగిపోతున్నారు-మండలాధీశులు. ఎన్నికలు జరిగి ఇన్నిరోజులైనా వారికి పదవి చేపట్టే ప్రాప్తం లేకపోయింది.

మండలాల స్వరూప స్వభావాలపై ప్రభుత్వానికి ఇంకా ఒక స్పష్టమైన అవగాహన లేకపోవడమే ఈ అనిశ్చిత స్థితికి కారణం. జి. ప్ర. ప. ఛైర్మన్ల పరిస్థితి కూడా అంతే!

గ్రిద్దలూరు హత్య

రాపూరు తాలూకా గిద్దలూరులో రామిరెడ్డి కృష్ణారెడ్డి (సంగ్రపాటి) అనే 40 ఏళ్ల లోపు రైతు 25 తేది రాత్రి పొలంలో పడుకొనివుండగా దారుణంగా హత్య గావించబడ్డారు హంతకులు అతని రెండుకళ్ళు పొడిచివేసి, గొంతుపిసికి చంపి, తిరిగా మంచంమీద తెచ్చి పడవేసి దుప్పటికప్పి పోయారట.

కృష్ణారెడ్డికి తెలిసిన శత్రువులెవ్వరూ లేరని, హత్యగావించ బడవలసిన వైషమ్యాలుకూడా లేవని అంటారు. అతనికి తల్లి, భార్య, ఒక కుమార్తె వున్నారు. అతని అత్తగారివూరు రాజంపేటతాలూకా దర్గంపేటట.

ఈ సందర్భంలో పొలంలోవున్న ఒద్దరు యానాదులను, గ్రామంలో మరొకరిని సైదాపురం పోలిస్ కస్టడీలోకి తీసుకున్నట్లుంది.

శివయ్యగారి యజ్ఞం

తెలుగుగంగ ... కర్త, సాహితీ పిల్లభుకు శ్రీ శివరామ వెంకట శివయ్యగారు 1 తేది నుండి తిప్పరాజు హాలులో శ్రీ వాల్మీకి రామాయణ మహా యజ్ఞం జరుపుతున్నారు; అది 7 తేది వరకు పుంటుంది అరుదైన అవకాశం; వృధాగా పోగొట్టుకోకండి!

డి పి ఆర్ ఓ

నెల్లూరు డి పి ఆర్ ఓ శ్రీ వై వి. రత్నం గుంటూరుకు బదిలీ అయి అయన స్థానంలో శ్రీ విఠల్‌రావు పదవి భాధ్యత తీసుకున్నారు.

డి పి ఆర్ ఓ పోష్టు తరుఫున బజారున పెట్టిపోయినవాడు వెంకటరత్నం; విఠల్‌రావుగారేమిచేస్తారో చూడాలి!

డాక్టర్ కమల చావు-పోలీసు దర్యాప్తు

పార్లిపాళెంలో అనుమానాస్పద పరిస్థితులలో, అత్తగారింటిలో చనిపోయిన డాక్టర్ కమల కేసుపై పోలీసు దర్యాప్తు చేపట్టింది ఆమె భర్త, అత్త తదితరులు యాంటిసిపేటరీ బెయిల్‌కోసం ప్రయత్నిస్తున్నారట.

ఇంజనీర్ల సస్పెన్షన్

గూడూరు డివిజన్ రోడ్లు భవనాల శాఖలో దాదాపు కోటిరూపాయల స్టీలు గుటకాయస్వాహా జరిగినందుపై ముగ్గురు ఇంజనీర్లను సస్పెండ్‌చేశారు. విజిలెన్స్ శాఖ దర్యాప్తు జరుగుతూంది.

అమెంగలం పంటి ఉన్నతాధికారి ఈ పిటిషేపలను రక్షించడానికి ప్రయత్నిస్తున్నట్టుంది; పోలీసు లా, పా రా మెంపార్!

గ్రంథావిష్కరణ

ప్రముఖ న్యాయవాది శ్రీ పి వి. రమణారెడ్డి రచించిన 'న్యాయలహరి' గ్రంథావిష్కరణ శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంవైస్‌ఛాన్స్‌లర్ డాక్టర్ జి ఎన రెడ్డి చేతులమీదుగా 9 తేది సాయంత్రం టౌన్‌హాలులో జరుగుతుంది.

నెల్లూరు బజారు

మొలగొలుకు	(పాతవి)	1750-00
,,	(కొత్తవి)	1400-00
బి. పి. టి. 20		1400 00
సన్నాలు		1380-00
పెసలు	టూము	225-00
మినుములు	,,	230-00
వేరుశెనగకాయ 10 కి.		55-00

(పుట్టి పు హరు రూ 2500-00

కాంగ్రెస్ ఓట్లు (5వ పేజీ తరువాయి)

అమాయకుడిమీద అనవసరంగా ఆరోపణలు వేశారు అనిపిస్తుంది. కాని నిధులకు సంబంధించి ఇప్పటికైనా తెలిసిన సమాచారం ఇది.

* * *

ఆరే మండల ప్రజాపరిషత్తులలో కాంగ్రెస్ అభ్యర్థులకు వచ్చిన ఓట్లను, 1985 లో ఆయా నియోజకవర్గాలలో కాంగ్రెస్ శాసనసభ్యులకు వచ్చిన ఓట్లతో పోల్చిచూస్తే, కాంగ్రెస్ శాసనసభ్యులు లేని చోట్లకంటే, కాంగ్రెస్ ఎం. ఎల్. ఎ. లున్న మండలాల్లో కాంగ్రెస్ బలం తగ్గినట్లు తెలుస్తుంది.

నెల్లూరు నియోజకవర్గంలో 1985లో కాంగ్రెస్ అభ్యర్థి కె. వి. సుబ్బారెడ్డికి 47,074 ఓట్లు రాగా, తెలుగుదేశం అభ్యర్థి రమేష్‌రెడ్డికి 44,086 వచ్చాయి. ఇప్పుడు మునిసిపల్ ఛైర్మన్ ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థికి 42,215 ఓట్లు రాగా, తెలుగుదేశం అభ్యర్థికి 48,768 వచ్చాయి. శాసనసభ ఎన్నికలో దాదాపు మూడువేల ఓట్ల మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్థి విజయం పొందగా, మునిసిపల్ ఎన్నికలలో 6,543 ఓట్లతో ఓడిపోయారు. అంటే రెండేళ్ళలో నెల్లూరులో కాంగ్రెస్ మూడున్నరవేల మంది ఓటర్ల ఆదరాన్ని కోల్పోయిందనుకోవాలి.

ఆత్మకూరులో శాసనసభకు తెలుగుదేశం అభ్యర్థిగాను; తెలుగుదేశం బలంతో బి. జె. పి. అభ్యర్థిగా వెంకయ్యనాయుడుగారు పోటీచేశారు. అప్పుడు కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ సుందరరామరెడ్డికి 46,105 ఓట్లురాగా, వెంకయ్యనాయుడికి 45,275 వచ్చాయి. ఇప్పుడు ఆత్మకూరు నియోజకవర్గంలోని మండలాలన్నిటిలో కాంగ్రెస్ అభ్యర్థులకు 36,824 ఓట్లురాగా; తెలుగుదేశం అభ్యర్థులకు 43,596 వచ్చాయి. అంటే శాసనసభ ఎన్నికల్లో 830 ఓట్లు మెజారిటీ సంపాదించుకోగలిగిన కాంగ్రెస్, మండల ఎన్నికల్లో 6772 ఓట్లు కోల్పోయిందన్నమాట. శాసనసభ ఎన్నికల్లో బి. జె. పి. - తెలుగుదేశం సమైక్యంగా పుండినాయని; ఇప్పుడు విడిపోయి పోటీ చేసుకున్నాయనేది ఒక్కటే గమనార్హం.

ఉదయగిరి నియోజకవర్గంలో బి. జె. పి. నాయకుల అండతో స్వతంత్రుడుగా పోటీచేసిన విజయరామరెడ్డి, తెలుగుదేశం అభ్యర్థి ధనంజయ నరసింహంగార్లిద్దరికి కలిసివచ్చిన ఓట్లకంటే, రెండువేలపైచిలుకు మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్థి గాజుమోహనరెడ్డి గెలుపొందగా; మండలాల్లో తెలుగుదేశంకంటే ఎనిమిదివేల ఓట్లు వెనుకబడిపోయింది కాంగ్రెస్!

కావలిలో కాంగ్రెస్ అభ్యర్థి కలికి యానాదిరెడ్డి 9,500 ఓట్ల మెజారిటీతో విజయఢంకా మ్రోగిస్తే; మండల ఎన్నికలలో తొమ్మిదివేల లోటు ఏర్పడింది. ఇక్కడ ఒక విషయం గమనించాలి. కొండాపురం మండలంలో తెక్కకు కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీమతి ద్రౌపదీదేవికి వచ్చిన ఓట్లనే తీసుకున్నాము; కాని వెనుకటిక్కి యానాదిరెడ్డి తిరుగుబాటు తెలుగుదేశీయురాలు శ్రీమతి తారాబాయిని బలపరచినట్లుంది; ఆమెకు వచ్చిన ఓట్లను కాంగ్రెస్ ఓట్లలో కలపలేదు.

ఒకే ఒక మండలం వచ్చిన గూడూరు డివిజనువస్తే శాసనసభ ఎన్నికలకంటే మండలాల ఎన్నికలలో కాంగ్రెస్‌కు మొత్తంమీద అరవైవేల ఓట్లు అధికంగారావడం విశేషం. 1985 శాసనసభ ఎన్నికలలో సూళ్ళూరుపేట, గూడూరు, వెంకటగిరి నియోజకవర్గాలలో కలిసి తెలుగుదేశం అభ్యర్థులకు 160712 ఓట్లురాగా, కాంగ్రెస్‌కు 81907 మాత్రమే వచ్చాయి. అంటే తెలుగుదేశానికి వచ్చిన ఓట్లలో సగమే వచ్చాయన్నమాట! అదే ఇప్పుడు ఆ మూడు నియోజకవర్గాలలోని మండలాలలో తెలుగుదేశం అభ్యర్థులకు 184917 ఓట్లురాగా, కాంగ్రెస్ అభ్యర్థులకు 142289 ఓట్లు వచ్చాయి. రెండేళ్లలో ఈ డివిజన్‌లో కాంగ్రెస్ ఎంత గణనీయంగా బలపడిందో దీనివల్ల విదితమవుతుంది. గూడూరు డివిజన్ అంటే ప్రస్తుత రెవిన్యూమంత్రి నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి; మాజీ రెవిన్యూ మంత్రి నేదురుమల్లి జనార్దనరెడ్డిగార్ల స్వంత డివిజన్ అన్నమాట!

శాసనసభ నియోజకవర్గాలతో మండలాలను పరిశీలిస్తున్నప్పుడు - గ్రామాలవ్యత్యాసం రావచ్చు; అటువంటప్పుడు అంకెలలోకూడా కొద్దిగా వుంటుంది; గ్రామాలవారీగా ఓట్లవివరం లభ్యం కాదు. ★

బాబు
(మొదటి పేజీ తరువాయి)

నాయుడు తన అధికారాన్ని, పదవులను అతిగా వలాయించారు, పార్టీ నాయకత్వానికి, ప్రభుత్వ అధిపత్యానికి రామారావు వారసుడు చంద్రబాబు నాయుడు అనిపించుకున్నారు.

అంత ప్రాభవంతో వుండిన చంద్రబాబునాయుడులో ఈనాడు ఆవుత్సాహం, ఆ దొరవ, ఆ బాధ్యతాయుత ప్రవర్తన కానరావడంలేదు. పార్టీకి సంబంధించిన అన్నివిషయాలు, ఆ న్ని విషయాలు, అందరివిషయాలు నెత్తినేసుకొని రాత్రింబవళ్ళు నిర్విరామంగా పనిచేస్తుండిన చంద్రబాబునాయుడు ఏ బాధ్యతాలేని మనిషివలె అందరిలో ఒకరివలె 'తెలుగు విజయా'నికి విజయంచేసి పోతున్నారు. నిరుత్సాహం, నిరాసక్తి, విసుగు ఆయనలో కొట్టవచ్చినట్లు కనబడుతున్నాయి. ఒక్కమాటలో చెప్పాలంటే నేటి బాబు నిన్నటి బాబుకాదు.

ఆయనలోని ఈ మార్పుకు కారణమేమి? ఆయన అంత దిగాలుపడిపోవడానికి హేతువేమి? మండల ఎన్నికల సందర్భంలో రామారావుగారు మదనపల్లెలో ప్రేల్చిన వారసత్వపు బాంబు దెబ్బకు బాబు గురైయుండవచ్చునని రాజకీయ పరిశీలకులు వూహిస్తున్నారు. రామారావు రాజకీయ వారసుడు బాలకృష్ణ అనేది తేలిపోయింది. దీని దుష్ప్రభావం పార్టీమీదకంటే రామారావు కుటుంబంమీద ఎక్కువగా పడినట్లు భావిస్తున్నారు. తన వారసుడు బాలకృష్ణ అని రామారావు ప్రకటించడం పెద్దల్లుడు వెంకటేశ్వరరావుకు పరమానందాన్ని కల్గించినట్లుంది. ఆయన చాల సంతోషంగా కనబడుతున్నారు. ఆయన సంతోషం బాలకృష్ణకు వారసత్వం రావడం కాదు; చంద్రబాబునాయుడుకు ప్రాధాన్యతతగ్గడం! వెంకటేశ్వరరావు బాలకృష్ణ ఒకటా అనేది వేరే విషయం; ప్రస్తుతానికి చంద్రబాబునాయుడు అనుకూలంగా ప్రతికూలంగా రామారావు కుటుంబం రెండుగా చీలిపోయివుంది. దీని ప్రభావం పార్టీమీద ఏ విధంగా, ఎంతగా వడబోయేది ఇప్పుడే చెప్పలేము. ★

ఊప నాయకులు
(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించుకోవడం కాకుండా, ప్రక్క గ్రామాలవారి దయాదాక్షిణ్యాలపైనాధారపడవలసి వుంటుందన్న మాట. రాజకీయంగాకూడా గ్రామపెద్దల భవిష్యత్తు, కార్యకలాపాలకు ఈ నూతన విధానం జటిలమైన చిక్కులు కల్పిస్తుంది.

